వస్తోందా? ఒక్క బియ్యానికే సరిపోతుంసార్ జీతం. జీతాలు తగినంత పెంచండి బాబో అని గోలపెడితే అర్రూపాయలు పెంచి, మూడు రూపాయలు ప్రావిడెంటుఫండు అని ఐడే వెంకటేశ్వరస్వామి హుండికి జమకట్టి మూడ్రూపాయిలే ఇస్తారూ? అవతల ధరలేమో తొమ్మిదిరూపాయలు పెరుగుతాయా? కాగా—అడ్డమైన ఆందోళనలూ, సమ్మెలూ చేసి, నానా అల్లరిపాలయ్యేదీ, రెడ్ ఇంక్రీలు వేయించుకునేదీ, ఆర్జీలూ, మహజర్లూ ముష్టెత్తుకునేది మేమూ, వందలకొద్దీ పెరిగేది అయ్యగార్లకూనా? ఇదెక్కడి న్యాయంసార్? బోడి మూడ్రూపాయలు పెంచి, అసలే స్టాఫ్‌లేక నలుగురి పని ఒక్కడు చేస్తూ, పెళ్ళాం పిల్లల్నీ, ఇల్లూ వాకిలీ — మర్చిపోయి—నడుములు విరిగేలా గాడిదచాకిరీ — రాత్రింబవళ్ళూ చేస్తూవుంటే ఇంక్రిమెంటూ! అయ్యా! ఇలాచేసి వీళ్ళు సాధించిన ఘనకార్యం ఏమంటే ఇంకోసాతికమంది ఆఫీసర్లకూ, ఆడిషనల్సుకూ ఉద్యోగాలు సృష్టించటం. ఇదయ్యా టూకీకథ...ఇహ నేనెందుకు ఇవన్నీ సహిస్తూ నీతిగా బతకాలి? నా భార్యా పిల్లలు కడుపునిండా తిండి అయినా ఎందుకు తినగూడదు? నేను డబ్బు తింటాను. తింటానని మీ దిక్కున్న చోట చెప్పుకోండి సార్...

—ఇదీ అతని ధోరణి.

మధుసూదనం సెలవు చీటీమీద—ప్రయర్ పర్మిషను తీసుకోలేదు గనుక, ఒకవార్నింగ్ మెమో ఇవ్వమని వ్రాసేడు అయ్యగారు...

'ఒకోసారి వీడు మరీ రాక్షసంగా ప్రవర్తిస్తాడోయ్!' 'హెడ్‌క్లర్కు గొణిగేడు. అతను—అయ్యగారికి ఎంతగొప్ప కాకా బుస్సు అయినా, ఇంకా అయ్యగార్ల కోవలో చేరలేదు గనుక — ఆమాత్రమైనా దయ ఉందని సుందరం అంటాడు.

'దమ్ములుంటే— మీరు మెమో ఇవ్వొయ్యవద్దు' సుందరం — ఆ గొణుగుడు విని సవాలు చేసేడు.

'అందరూ నీలాంటి మొద్దోళ్ళు కారు కదా.'




ARAVIND LABORATORIES P.B. 1415, MADRAS-17

గెలుపొందుటకు మహదవకాశం

క్విజ్ వర్డ్స్‌లో రు. 10,000 పొందండి

ఎంట్రీ ఫీజు 50 పైసలే : : ఫల్లాలు 15 మాత్రమే.

పూర్తి వివరములకు, ఎంట్రీ ఫారములకు మరియు క్విజ్ వర్డ్స్ వీక్లీ ఉచిత కాపీకి వ్రాయండి :—

**QUIZWORDS,** SHANKER SADAN,

326, Jawahar Marg, INDORE—2

